క్లుప్తంగా

మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సన్మానం



ఆర్టీసీ డీఎం పాల్‌ను సన్మానించి జ్ఞాపిక అందిస్తున్న డాక్టర్ రాజు

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర స్థాయిలో టీఎస్ ఆర్టీసీ స్పెషల్ చాలెంజ్ విన్నర్‌లో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మిర్యాలగూడ డిపోకు చెందిన బొల్లెద్దు పాల్‌ను బుధవారం స్థానిక చాంబర్స్‌లో ఆర్టీసీ హెయిర్ బస్ ఓనర్ గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రముఖ డాక్టర్, సామాజిక వేత్త డాక్టర్ రాజు పాల్‌కు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ కానిస్టేబుల్, సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్‌ప్రేమ్‌కుమార్

పెద్దఅడిశర్లపల్లి : ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన సిబ్బంది నారాయణ ఉన్నారు.

బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలి



మాట్లాడుతున్న కొర్ర శంకర్

హాలియా : గిరిజన బాలికలకు పట్టణంలో కళాశాల హాస్టల్ వసతి కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని త్రివేణి కళాశాల్లో జరిగిన గిరిజన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర రాజునాయక్, అనుముల మండల అధ్యక్షుడు అశోక్‌నాయక్, బాలికలు నేనావత్ సరస్వతి, శిరీష, లక్ష్మి, అనూష, మహాలక్ష్మి, మౌనిక ఉన్నారు.

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ లింగానాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మధు, నవీన్, సంతోష్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, సయిద్, ఖలీల్, వెంకన్న పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్న మోదీ

త్రిపురారం : భారతప్రధాని నరేంద్రమోదీ అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు పానుగోటి హరీష్ అన్నారు. బుధవారం మండలంలోని కామరెడ్డిగూడెంలో ఇంటింటికి తిరుగుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలపై కరపత్రాలతో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం అధికంగా నిధులు అందిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీకి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో నర్సింహ, సోమ్య, రామకృష్ణ, శ్రీనివాస్, హుస్సేన్, సంపత్ పాల్గొన్నారు.

చీరల పంపిణీ

పెద్దవూర : మండలంలోని చలకుర్తి గ్రామానికి చెందిన సల్ల జీవని జ్ఞాపకార్థం ఆమె భర్త సల్ల అంజిరెడ్డి బుధవారం 50మంది వితంతువులు, వృద్ధులకు, నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా రూ.5116లు, పుట్టిన ప్రతి ఆడబిడ్డకు బారసాల కానుకగా రూ.1116లు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

డిండి : గ్రామాల్లో సీపీఐ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 21నుంచి ఆగస్టు 6వతేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్‌స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

• ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాయకులు



కొండమల్లేపల్లిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనంలో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, నాయకులు

మిర్యాలగూడ : రైతులను అవహేళన చేసి మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌక్ వరకు పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కాని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 24గంటల కరెంట్ అవసరం లేదని, 3గంటలు చాలు అని అవహేళన చేసి మాట్లాడడం సరికాదన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబనాయక్, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, ఏడుకొండలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సమంజసం కావు : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని, ఆ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమైనవని అన్నారు. కార్యక్రమంలో పస్నూరి యుగేందర్‌రెడ్డి, రమావత్ దస్రనాయక్, కేసాని లింగారెడ్డి, నేనావత్ రాంబాబు, సురేష్, తులసిరాం, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : రైతుల పట్ల టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కురాకుల చినరామయ్య, కుర్ర శ్రీనునాయక్, జెడ్పీటీసీ సేవియానాయక్, వైస్ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరి, గోపినాథ్, సర్పంచ్‌లు పకీరానాయక్, సామ్యనాయక్, బాలనాయక్ ఉన్నారు.

దేవరకొండ : రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, మారుపాకుల సురేష్‌గౌడ్, వడ్త్య దేవేందర్ నాయక్, చింతపల్లి సుభాష్‌గౌడ్, రహత్‌అలీ, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, కౌన్సిలర్లు తదితరులున్నారు.

వేములపల్లి : రైతులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, నాగలక్ష్మి, నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీ బైపాస్‌రోడ్డులో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, మంగ్తానాయక్, రమేశ్‌జీ, నాయకులు మోహన్ నాయక్, ఆదాసు విక్రం, చంద్రయ్య, చాంద్‌పాషా, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఉర్దూ అకాడమి మాజీ డైరెక్టర్ ఎండీ.యూసుఫ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు కుందూరు వీరకోటిరెడ్డి, జెడ్పీటీసీ లలిత హాతిరాంనాయక్, పెదకోటిరెడ్డి, వైస్ఎంపీపీ సైదులురెడ్డి, నాయకులు నాగుల్‌మీరా పాల్గొన్నారు.

చింతపల్లి : రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని, మూడు గంటల విద్యుత్ సరిపోతుందని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు.

త్రిపురారం : రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్లు, రామయ్య, మార్కెట్ డైరెక్టర్ దైద రవి, శ్రీనివాస్, శేఖర్, లవకుమార్ పాల్గొన్నారు.

డిండి : రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీతాజనార్దన్‌రావు, మండల అధ్యక్షుడు భాదమోని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మేకల కాశన్న, వెంకటయ్య, తిర్పతయ్య ఉన్నారు.

చందంపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, సర్పంచ్ కవిత అనంతగిరి, మోహన్‌కృష్ణ, కొండల్‌రెడ్డి, బాలవర్ధిరాజు, వాసు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం మండలంలోని జాల్‌తండాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు.

గుర్రంపోడు : బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోవద్దని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు వెలుగు రవి, మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, సర్పంచ్ చాడ చక్రవర్తి, నాయకులు పృథ్వీరాజ్, కురుమారెడ్డి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : రైతులకు 3గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి, అంజిరెడ్డి, బస్సీలాల్, శివాజీనాయక్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

మహిళా సదస్సును విజయవంతం చేయాలి

దేవరకొండ : పట్టణంలో ఈనెల 30న నిర్వహించనున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఊదరి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో భీమ్‌ప్రసాద్, ఎలిజబెత్ రాణి, రమావత్ రమేశ్‌నాయక్, ఎర్ర కృష్ణ, లలిత, సహాని, ప్రకాష్ ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నిడమనూరు : చదువుకునే పేద విద్యార్థులకు చేయూత నివ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు కేసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ కంచర్ల చంద్రశేఖరరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రబెల్లి జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శంకరయ్య, అలుగుబెల్లి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, వహీద్‌అలీ, వెంకన్న, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ పాల్గొన్నారు.

హమాలీలకు దుస్తుల పంపిణీ

హాలియా : హాలియా వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలకు మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

మిర్యాలగూడ అర్బన్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి సహ ఉద్యోగులు అండగా నిలిచారు. పట్టణంలోని బాపూజీనగర్‌కు చెందిన కుంచం సైదులు ఇటీవల బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. సైదులు నల్లగొండలోని 12వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతడి కుటుంబానికి తమవంతు సాయంగా తోటి ఉద్యోగులు రూ.60వేలు జమచేసి అందజేశారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి : గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మన ఊరు–మన ప్రభుత్వం–మన పథకాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొల్‌ముంతలపహాడ్, రామునిగుండ్లతండా గ్రామాల్లో రూ.69.60లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేసాని లింగారెడ్డి, పస్నూరి యుగేందర్‌రెడ్డి, రమావత్ దస్రూనాయక్, సర్పంచులు రవి, రమావత్ అరుణసక్రు,నాయక్, ఎంపీటీసీ రాణి, రమావత్ తులసిరాం, రమావత్ లాలునాయక్, కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల నిరసన..

మండలంలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే ఎదుట పలువురు గ్రామస్తులు నిరసన తెలిపారు. గ్రామానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలు, సీసీ రోడ్ల ఏర్పాటు, కోతుల బెడద సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు




పాఠశాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందని ఎమ్మెల్యే నల్ల మోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని జెడ్పీ హైస్కూల్ బకల్‌వాడలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకుగాను సీఎం కేసీఆర్ మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని చేపట్టారని, ఈ పథకంలో అధిక నిధులు విడుదల చేయడంతో నేడు ప్రభుత్వ పాఠశాలలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్‌రావు, స్థానిక కౌన్సిలర్ తలకోన సుజాత, నాయకులు శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

పట్టణంలోని ఆయా పార్టీలకు చెందిన 350మంది యువకులు ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు ఇలియాజ్, బంటు రమేష్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



మిర్యాలగూడ అర్బన్ : బంద్‌లో పాల్గొన్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

హాలియా : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అనుముల, హాలియా పట్టణంలో నిర్వహించిన పలు విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు, ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోరే రమేష్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయాలని డిమాండ్‌తో బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు, నాయకులు సాయికుమార్, కార్తీక్, సురేష్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : కేజీ టూ పీజీ ఉచిత విద్య అందించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన పాఠశాలలు, కళాశాలల బంద్ పట్టణంలో విజయవంతమైంది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరంగి రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కుర్ర సైదానాయక్, కాశి, లింగానాయక్, శ్రీనునాయక్, జగన్, సుమన్, ఆకాష్ తదితరులున్నారు.

చింతపల్లి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి శంషొద్దీన్, మండల కార్యదర్శి శివకుమార్, శ్రీకాంత్, కౌశిక్, వీరేందర్, జావిద్ పాల్గొన్నారు.

వేములపల్లి : విద్యారంగ సమస్యల పరిష్కారానికి బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. బంద్‌లో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, శివమణి, అంజి పాల్గొన్నారు.

దేవరకొండ : విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో సురేష్, ఆంజనేయులు, వెంకటేష్, సాయి ఉన్నారు.

కొండమల్లేపల్లి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు.

డిండి : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన పాఠశాలలు, కళాశాలల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

• డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్



మిర్యాలగూడలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న శంకర్‌నాయక్ తదితరులు



చింతపల్లిలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బాలునాయక్, తదితరులు

మిర్యాలగూడ : రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సీఎం కేసీఆర్ మోసం చేశారని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్న మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.రీఫ్, నాయకులు సలీం, శ్రీనివాస్, ఇమ్రాన్, బసవయ్య, వెంకన్న, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

దామరచర్లలో..

రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని దామరచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆంగోతు నాగనాయక్, సిపాయినాయక్, పగిడి జీడయ్యయాదవ్, బత్తుల శ్రీనివాస్, గోపాల్, ఖాదర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

చింతపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో రైతులకు ప్రభుత్వం 24గంటల విద్యుత్ ఇస్తున్న దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో అంగిరేకుల గోవర్ధన్, దొంతం సంజీవరెడ్డి, ఎంపీపీ కొండూరు భవానీపవన్‌కుమార్, సిరాజ్‌ఖాన్, వెంకటయ్యగౌడ్, నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : సీఎం కేసీఆర్ రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ చేపట్టే సత్యాగ్రహ దీక్షను నీరుగార్చాలని, ఉచిత విద్యుత్‌పై దృష్టి మరల్చేలా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఎండీ యూనూస్, పిల్లి వెంకటయ్య, ఎరుకల అశోక్‌గౌడ్, ఎర్ర నగేష్, నేనావత్ శివయ్య, నాగరాజునాయక్, జగన్, నర్యానాయక్, సతీష్‌గౌడ్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్‌దే

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ అమలు చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ కృష్ణనాయక్ అన్నారు. సీఎం కేసీఆర్ 24గంటల ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ సంస్థలను అప్పుల్లో ముంచినందుకు నిరసగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శాగం పెద్దిరెడ్డి, అల్వాల సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, నాయకులు భద్రినాయక్, అనుముల అంజి, హచ్చునాయక్, పాండునాయక్, వెంకన్న, హరి పాల్గొన్నారు.

పెద్దవూర : తెలంగాణ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో కర్నాటి పద్మారెడ్డి, ఊరె వెంకన్న, ఇరుమాది రవీందర్‌రెడ్డి, కోట అంజి, నాగేశ్వర్‌రావు, పున్‌రెడ్డి రాంరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

వేములపల్లి : రాష్ట్రంలోని రైతులకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామంటూ సీఎం కేసీఆర్ వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సత్తిరెడ్డి, బొంగర్ల వినోద్, బొడ్డు వీరయ్య, వెంకన్న, పుల్లయ్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, సైదులు, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్, లింయ్య, వెంకటయ్య, ముత్యాలు, సుమలత పాల్గొన్నారు.

విద్యుత్ పేరుతో రూ.60వేల కోట్ల కమీషన్లు

నిడమనూరు : ఉచిత విద్యుత్ పేరుతో బీఆర్ఎస్ నాయకులు రూ.60వేల కోట్ల కమీషన్లు నొక్కేశారని ఆరోపిస్తూ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. 24గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని విద్యుత్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, శివమారయ్య, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

చందంపేట : రైతులను బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చందంపేట, నేరెడుగొమ్ము మండల కేంద్రాలలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు బద్యానాయక్, లచ్చిరాం, వెంకులు, కృష్ణ, వెంకటయ్య, రమేష్, ఎంపీటీసీ మల్లయ్య పాల్గొన్నారు.

త్రిపురారం : తెలంగాణలో ఏ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 24 గంటల కరెంటు ఉంటుందో బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం టీపీసీసీ పిలుపు మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్‌స్టేసన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్, ఎంపీటీసీ గట్టు యాదగిరి, మహిళ అధ్యక్షురాలు పద్మ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య, జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, నెర్మటి సతీష్, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, నెల్సన్, పాండునాయక్ తదితరులున్నారు.

డిండి : రైతులకు 24ఉచిత విద్యుత్ పేరుతో మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, పీర్‌మహ్మద్, గిరిష్‌యాదవ్, వెంకటేష్, సతీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

‘చలో హైదరాబాద్’ను విజయవంతం చేయాలి



మిర్యాలగూడ అర్బన్ : మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు చేపట్టనున్న ‘చలో హైదరాబాద్’ కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మూడు రోజులుగా పట్టణంలో సమ్మె చేస్తున్న కార్మికులకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. పేద విద్యార్థుల కడుపులు నింపుతున్న మధ్యాహ్న భోజనం కార్మికులు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సయ్యద్, యాదయ్య, రాము, లింగనాయక్, రాజేశ్వరి, విజయలక్ష్మి, వెంకన్న ఉన్నారు.

డిండి : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట లింగమయ్య, జంగమ్మ, అలివేలు, రోజమ్మ, నాగమణి, ఇద్దమ్మ, యాదమ్మ తదితరులున్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

దేవరకొండ : సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్ఈయూ) జిల్లా అధ్యక్షుడు శిరందాసు రామదాసు అన్నారు. ఈనెల 16నుంచి 31వరకు నిర్వహించనున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ఎమ్మార్సీ ఆవరణలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రథయాత్రలో భాగంగా ఈనెల 17న సాయంత్రం దేవరకొండ నుంచి నల్లగొండ వరకు బైక్ ర్యాలీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సతీష్, చంద్రశేఖర్, గోవర్ధన్, శ్రీకాంత్, సుష్మ, ఫరీద్, అంజయ్య, కిరణ్, తదితరులున్నారు.